డైనమిక్
# జనం వాయిస్
RNI NO: TGTEL/26/A0383
తెలుగు దినపత్రిక
DYNAMIC JANAMVOICE
WWW.JANAMVOICE.COM
ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

**విలేకరులు కావలెను..**
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనాత్మకమైన వార్త కథనాలతో వెలువడుతున్న డైనమిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక కు విలేకరులు కావలెను.అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత... కొత్త వారికి అవకాశం..
సంప్రదించండి: 8121158069

| పెద్దపల్లి | సోమవారం | 09 -02 -2026 | సంపుటి: 01 | సంచిక : 22 | పేజీలు : 08 | వెల :02/- |
|---|---|---|---|---|---|---|
| Peddapalli | Monday | 09 -02-2026 | Volume: 01 | Issue: 22 | Pages: 08 | Cost :02/- |

## అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా

- సదాశివపేట ఓటర్లతో హరీశ్‌రావు.
- కాంగ్రెస్ పాలనపై ఘాటు విమర్శలు.
- కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గుర్తుచేసిన హరీశ్‌రావు.

2





2

## సిద్ధిపేట జిల్లాలో పెద్దపులి కలకలం.

వరుసగా పశువులపై దాడులు!

## యాసంగి రైతు భరోసా కోసం ప్రభుత్వం కసరత్తు

మున్సిపల్ ఎన్నికల తర్వాతే నిధులు జమ చేస్తామన్న సీఎం రేవంత్.



**జనం వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ రైతులకు యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా 3



# సింగరేణి కార్మికుల ప్రయోజనాలకు భరోసా

## తప్పుడు ప్రచారాలకు సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ

- జిల్లాలు, సింగరేణి మెడికల్ బోర్డు రద్దు ఆలోచనలే లేవు.
- జిల్లాల పునర్వ్యవస్థీకరణపై స్పష్టత.
- భూపాలపల్లి అభివృద్ధిపై దృఢ సంకల్పం.

**జనం వాయిస్, చెల్పూరు (జయశంకర్ భూపాలపల్లి జిల్లా):** కొన్ని జిల్లాలను రద్దు చేస్తారని, సింగరేణి మెడికల్ బోర్డును రద్దు చేస్తారంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా స్పష్టతనిచ్చారు. ఏ జిల్లాను తొలగించే ఆలోచనగానీ, కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే యోచనగానీ ప్రభుత్వ పరిశీలనలో లేదని తేల్చిచెప్పారు. సింగరేణి మెడికల్ బోర్డు రద్దుపై జరుగుతున్నది పూర్తిగా తప్పుడు, విష ప్రచారమని పేర్కొన్నారు. 'ప్రజా పాలన ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూరు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "జిల్లాల విషయంలో ఎలాంటి మార్పులు చేయాలన్నా బహిరంగంగా ప్రజలకు తెలియజేసి, శాసనసభలో చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాం. కానీ ప్రస్తుతం జిల్లాల మిగతా 2 లో...

## పొలంలో కూలిన విమానం

- కెప్టెన్, ట్రైనీ పైలట్‌కు గాయాలు
- ఇంజిన్‌లో సాంకేతిక లోపంతో ప్రమాదం.
- దర్యాప్తు చేపట్టిన ఏవియేషన్ అధికారులు.

3



## స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

- పరుగులు తీసిన ప్రయాణికులు.
- రాజస్థాన్ జైసల్మేర్ జిల్లాలో ఘటన.
- దట్టమైన పొగతో అప్రమత్తమైన ప్రయాణికులు.
- లోకో పైలట్ వెంటనే రైలు నిలిపివేత.
- ప్రాణనష్టం లేకపోవడంతో ఊరట.

3



## మలేసియాలో యూపీఐ సేవలు

- ప్రధాని మోదీ.
- భారతీయులకు డిజిటల్ లావాదేవీల్లో సౌలభ్యం.
- క్యూఆర్ కోడ్, మొబైల్ నెంబర్ ద్వారా చెల్లింపులు.
- భారత్‌మలేసియా ఒప్పందాలతో సంబంధాలకు బలం.



**జనం వాయిస్, కౌలాలంపూర్:** భారత్‌లో విస్తృతంగా వినియోగంలో ఉన్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు త్వరలో మలేసియాలో కూడా అందుబాటులోకి రానున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. మలేసియా పర్యటనలో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. యూపీఐ సేవల ప్రారంభం మలేసియాలో నివసిస్తున్న భారతీయులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. మలేసియాలో యూపీఐ సేవలు ప్రారంభమైన మిగతా 3 లో...

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

కీలక విషయాలు వెల్లడించిన శిఖా గోయెల్!

3



## చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- చరిత్రలో రేవంత్ అంత చెత్త సీఎం ఎవరూ లేరన్న కేటీఆర్.
- బూతులు మాట్లాడటం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని ఆరోపణ.

3



## నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదల




3

# ఎడిటోరియల్

## సాంకేతిక ప్రపంచంలో భద్రతే అసలైన బాధ్యత

**జనం వాయిస్, ఎడిటోరియల్:**

అంతర్జాలం మన జీవితాలను సులభతరం చేసింది. సమాచారం, విద్య, ఉద్యోగాలు, వినోదం అన్ని ఒక్క స్పర్శతో అందుబాటులోకి వచ్చాయి. కానీ ఈ సౌలభ్యాల వెనుక దాగి ఉన్న ప్రమాదాలను మనం అంతగా గమనించడంలేదు. సాంకేతిక అభివృద్ధితో పాటు భద్రతా చైతన్యం పెరగకపోతే, అంతర్జాలం ఆశీర్వాదం కాకుండా సమస్యల గూడు అవుతుంది. ఈ నిజాన్ని గుర్తుచేసే రోజే సురక్షిత అంతర్జాల దినం.

నేటి సమాజంలో పిల్లలు, యువత అంతర్జాలంతోనే పెరుగుతున్నారు. చదువుకు, ఆటలకు, స్నేహానికి, అభిప్రాయాల వ్యక్తీకరణకు అంతర్జాలం ప్రధాన వేదికగా మారింది. కానీ ఈ వేదిక ఎంత ఆకర్షణీయంగా ఉందో, అంతే ప్రమాదకరంగా కూడా మారుతోంది. అనవసర సమాచారం, మోసాలు, మానసిక వేధింపులు, వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనలు ఇవి అన్నీ పిల్లల భవిష్యత్తును మౌనంగా దెబ్బతీస్తున్న ప్రమాదాలు.

తల్లిదండ్రులు చాలాసార్లు తమ పిల్లలు ఇంట్లోనే ఉన్నారు కాబట్టి సురక్షితంగానే ఉన్నారని భావిస్తారు. కానీ చేతిలో ఉన్న మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారానే వారు తెలియని ప్రపంచంలోకి ప్రవేశిస్తున్నారు. ఆ ప్రపంచంలో మంచి ఎంత ఉందో, చెడు కూడా అంతే ఉంది. సరైన మార్గదర్శకత్వం లేకపోతే పిల్లలు సులభంగా తప్పుదారిలోకి వెళ్లే అవకాశం ఉంది. ఇది కేవలం సాంకేతిక సమస్య కాదు, సామాజిక బాధ్యత కూడా.

యువత పరిస్థితి కూడా భిన్నంగా లేదు. స్వేచ్ఛ పేరుతో వ్యక్తిగత సమాచారాన్ని నిర్లక్ష్యంగా పంచుకోవడం, తెలియని వ్యక్తులను నమ్మడం, ఆన్‌లైన్ గుర్తింపును వాస్తవ జీవితం కంటే ఎక్కువగా భావించడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఒక్క చిన్న నిర్లక్ష్యం జీవితాంతం వెంటాడే సమస్యగా మారే అవకాశముంది. ఈ వాస్తవాన్ని యువత గుర్తించాల్సిన అవసరం ఉంది.

సురక్షిత అంతర్జాలం అంటే కేవలం నియంత్రణలు పెట్టడమే కాదు. బాధ్యతాయుత వినియోగమే దాని మూల సూత్రం. ఏది చూడాలి, ఏది చూడకూడదు, ఏ సమాచారాన్ని పంచుకోవాలి, ఏదిని గోప్యంగా ఉంచాలి అన్న స్పష్టత ప్రతి ఒక్కరిలో ఉండాలి. ముఖ్యంగా పిల్లలకు ఈ విషయాలపై అవగాహన కల్పించడం కుటుంబం, పాఠశాలల ముఖ్యమైన బాధ్యత.

విద్యా వ్యవస్థ కూడా ఈ విషయంలో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. పుస్తకాల జ్ఞానంతో పాటు సాంకేతిక భద్రతపై విద్య అందించాలి. అంతర్జాల వినియోగం వల్ల కలిగే లాభాలు, నష్టాలు రెండింటినీ సమతుల్యంగా తెలియజేయాలి. అప్పుడే పిల్లలు సాంకేతికతను సాధనంగా ఉపయోగిస్తారు, బానిసలుగా మారరు. సురక్షిత అంతర్జాల దినం మనకు ఒక ప్రశ్న వేస్తుంది. మనం ఉపయోగిస్తున్న సాంకేతికత మన చేతుల్లో ఉందా, లేక మనమే దాని చేతుల్లో బందీలమయ్యామా? ఈ ప్రశ్నకు సమాధానం వెతకడమే ఈ దినం యొక్క అసలైన ఉద్దేశం. నియంత్రణతో, అవగాహనతో, బాధ్యతతో అంతర్జాలాన్ని ఉపయోగించగలిగితేనే దాని ప్రయోజనం పూర్తిగా అందుతుంది.

అంతర్జాలాన్ని దూరం పెట్టడం పరిష్కారం కాదు. దాన్ని అర్థం చేసుకోవడమే పరిష్కారం. భయపడటం కాదు, జాగ్రత్తగా ఉండటం అవసరం. పిల్లలు, యువత సురక్షితంగా డిజిటల్ ప్రపంచంలో ముందుకు సాగాలంటే, పెద్దల మార్గదర్శకత్వం, సమాజ చైతన్యం తప్పనిసరి.

మొత్తంగా సురక్షిత అంతర్జాల దినం ఒక రోజు గుర్తింపుకే పరిమితం కావద్దు. ఇది ప్రతి రోజు పాటించాల్సిన ఆచరణగా మారాలి. సాంకేతికత మన జీవితాన్ని మెరుగుపరచాలి గానీ, మన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టకూడదు. భద్రతతో కూడిన అవగాహనే నిజమైన అభివృద్ధికి మార్గం.

# సింగరేణి కార్మికుల ప్రయోజనాలకు భరోసా



మొదటిపేజీ తరువాయి... రద్దు లేదా కొత్త జిల్లాల ఏర్పాటు ప్రభుత్వ ఆలోచనలోనే లేదు” అని స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. సింగరేణి మెడికల్ బోర్డు అంశంపై సీఎం మరింత స్పష్టత ఇచ్చారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సింగరేణి పరీవాహక ప్రాంతంలో వేలాది కార్మిక కుటుంబాలు ఉన్నాయని గుర్తు చేశారు. కార్పొరేట్ మెడికల్ బోర్డును రద్దు చేస్తారని, వారసత్వ ఉద్యోగాలు పోతాయని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని పేర్కొంటూ, అలాంటి ఆలోచనలే ప్రభుత్వానికి లేవని తేల్చారు. కార్మికుల ప్రయోజనాలకే ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి నష్టం కలిగించే నిర్ణయాలు ఎప్పటికీ తీసుకోబోమని భరోసా ఇచ్చారు. భూపాలపల్లి ప్రాంత అభివృద్ధిపై సీఎం దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. కుట్రలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు గుర్తించగల చైతన్యం ఈ ప్రాంతానికి ఉందని అన్నారు. భూపాలపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. అలాగే 2027లో జరగనున్న పుష్కరాల సందర్భంగా గోదావరి పరీవాహక ప్రాంతంలోని బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను పర్యాటక పుణ్యక్షేత్రాలుగా అభివృద్ధి చేస్తామని, అటవీ ప్రాంతాల్లో రిసార్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సిపాలిటీల అభివృద్ధికి 6,116 కోట్ల రూపాయలు కేటాయించినట్లు సీఎం వెల్లడించారు. తెలంగాణ తొలి, మలి విడత ఉద్యమాల్లో వరంగల్ జిల్లా ప్రజలు, కాకతీయఉస్మానియా విశ్వవిద్యాలయాల పాత్రను గుర్తు చేశారు. ఈ సభలో ‘సమ్మక్కసారలమ్మ జిల్లా మహిళా సమాఖ్య’కు 205 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా.. సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా

**జనం వాయిస్, సదాశివపేట:** మెదక్ జిల్లా సదాశివపేటలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా.. సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా?” అంటూ ప్రజలను ప్రశ్నించారు. రెండున్నరేళ్ల పాలనలో రేవంత్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదని విమర్శించారు. భార్యకు బస్సు ఫ్రీ ఇచ్చి, భర్తకు డబుల్ టికెట్ ఇచ్చినట్టుగా ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రూ.4 వేల పెన్షన్లు ఇవ్వలేదని, ఒక్కొక్కరికీ రూ.52 వేల వరకు బకాయిలు ఉన్నాయని ఆరోపించారు. “అవ్వాతాతలు మీకు రావాల్సిన బకాయి రూ.52 వేలు అడగండి” అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో సదాశివపేట, సంగారెడ్డిలో ఆస్పత్రులు, కొత్త బస్టాండ్, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. బిడ్డ పుడితే కేసీఆర్ కిట్ ద్వారా ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక మద్దతు ఇచ్చామని తెలిపారు. రేవంత్ రెడ్డి “తులం బంగారం ఇస్తా” అన్న మాట అమలు చేశారా? ఒక్కరికైనా అందిందా? అని ప్రశ్నించారు. గొర్రె పిల్లల పథకం, చేప పిల్లల పథకం, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి బస్తీ దవాఖానాలు, వీధిలైట్లు, రోడ్లు, పార్కులు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి ఓట్లేసి గోస పడాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే సదాశివపేటకు స్పెషల్ ప్యాకేజీ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. చెత్త మాటలు వద్దు.. అభివృద్ధి కావాలంటూ ఓటుతోనే సమాధానం చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ గెలిపించాలని, ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.

# యాసంగి రైతు భరోసా కోసం ప్రభుత్వ కసరత్తు

మొదటిపేజీ తరువాయి... నిధులను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం బహిరంగ మార్కెట్ నుంచి రూ.9,000 కోట్ల రుణం సమీకరించేందుకు నిర్ణయించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇండెంట్ సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రుణం తీసుకోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ నెల 10న ఆర్బీఐ నిర్వహించే ఈవేలం ద్వారా నిధులను సమీకరించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. 13 ఏళ్ల కాలపరిమితితో రూ.2,000 కోట్లు, 16 ఏళ్లకు మరో రూ.2,000 కోట్లు, 21 ఏళ్ల కాలపరిమితితో రూ.2,500 కోట్లు, 27




ఏళ్లకు రూ.2,500 కోట్ల చొప్పున రుణం తీసుకోనుంది. ఈవేలం ప్రక్రియ పూర్తయ్యాక నిధులు రాష్ట్ర ఖజానాకు చేరనున్నాయి. ఇప్పటికే యాసంగి సీజన్‌కు అర్హులైన రైతుల జాబితా సిద్ధమైనట్లు సమాచారం. అయితే రైతులకు నిధులు ఎప్పుడు జమ అవుతాయన్న అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయిన వెంటనే రైతు భరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ఇటీవల ఆయన ప్రకటించారు. దీంతో రుణం సమీకరణ ప్రక్రియ పూర్తయినా, ఎన్నికల అనంతరమే రైతుల ఖాతాల్లోకి డబ్బులు చేరే అవకాశం ఉందని ప్రభుత్వం వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం పార్టీలకతీతంగా, ఎలాంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని సీఎం పేర్కొన్నారు. ఇప్పటికే పంట రుణాల మాఫీ కింద రైతులకు రూ.21 వేల కోట్లు అందించామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇచ్చామని గుర్తుచేశారు. రైతు భరోసా నిధుల విడుదలపై త్వరలోనే స్పష్టమైన షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# సిద్ధిపేట జిల్లాలో పెద్దపులి కలకలం.



**జనం వాయిస్, సిద్ధిపేట:** తెలంగాణలోని సిద్ధిపేట జిల్లాలో పెద్దపులి సంచరించడం వల్ల గ్రామాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. వరుసగా పశువులపై దాడి చేస్తూ దూడలను చంపేస్తుండటంతో రైతులు, గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు తమ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. తాజాగా కొహెడ మండలం ఆరెపల్లి గ్రామ పరిసరాల్లో పులి సంచరించినట్లు రైతులు గుర్తించారు. సమీపంలోని చంద్రానాయక్ తండాలో మాలోత్ రమేష్‌కు చెందిన ఐదు దూడలను పులి చంపేసినట్లు సమాచారం. ఘటనకు సంబంధించి అటవీ, పోలీస్ శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పులి పాదముద్రలను సేకరించారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేసి కదలికలను గమనిస్తున్నారు. ఈ పులి మహారాష్ట్ర నుంచి అటవీ మార్గాల ద్వారా తెలంగాణలోకి ప్రవేశించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొలాలకు ఒంటరిగా వెళ్లకూడదని హెచ్చరించారు. రైతులు తమ పశువులను రాత్రి వేళల్లో ఇళ్ల సమీపంలోనే కట్టేసుకోవాలని సూచించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పులిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు అధికారులు తెలిపారు.

జనం వాయిస్ తెలుగు దినపత్రిక RNI NO:TGTEL/26/A0383 WWW.JANAMVOICE.COM

# పొలంలో కూలిన విమానం

**జనం వాయిస్, బెంగళూరు:**

కర్ణాటక రాష్ట్రంలోని విజయపుర జిల్లాలో ప్రైవేట్ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో అది కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలోని కెప్టెన్, ట్రైనీ పైలట్ గాయపడ్డారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన ప్రైవేట్ శిక్షణ విమానం కలబురగి నుంచి బెళగావికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆకాశంలో ఎగురుతున్న సమయంలో ఇంజిన్‌లో అకస్మాత్తుగా సమస్య ఏర్పడినట్లు ప్రాథమిక సమాచారం. ఇంజిన్‌లో లోపం తలెత్తిన వెంటనే పైలట్లు విమానాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించినప్పటికీ, విజయపుర జిల్లా మంగళూరు గ్రామ పరిధిలోని పొలంలో విమానం కూలిపోయింది. ఈ ఘటనలో కెప్టెన్, ట్రైనీ పైలట్‌కు గాయాలు కాగా, స్థానికులు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్‌లో వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన బాబలేశ్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకోగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై ఏవియేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. విమాన భద్రత, సాంకేతిక లోపాలపై సమగ్రంగా విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.



# స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**జనం వాయిస్, జైసల్మేర్:**

ఇటీవల వరుస రైలు ప్రమాదాలు ప్రయాణికుల్లో భయాందోళన కలిగిస్తున్న వేళ, తాజాగా స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం రాజస్థాన్ రాష్ట్రంలోని జైసల్మేర్ జిల్లా జేతాచందన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఢిల్లీ నుంచి వస్తున్న ఈ రైలులో మంటలు చెలరేగాయి. రైలు ప్రయాణంలో ఉండగా ఒక బోగీలో నుంచి దట్టమైన పొగ రావడం గమనించిన ప్రయాణికులు ఒక్కసారిగా కేకలు వేశారు. సమాచారం అందుకున్న లోకో పైలట్ అప్రమత్తమై వెంటనే రైలును నిలిపివేశారు. రైలు ఆగగానే భయంతో ప్రయాణికులు బోగీల నుంచి బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో పాటు రైల్వే అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తు ఈ



ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. అయితే ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయానికి గురయ్యారు. సాంకేతిక లోపమా, లేక ఇతర కారణాలా అన్న అంశంపై రైల్వే అధికారులు విచారణ చేపట్టారు. ఇటీవల తరచూ రైళ్లలో చోటుచేసుకుంటున్న అగ్నిప్రమాదాల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

# మలేసియాలో యూపీఐ సేవలు

మొదటిపేజీ తరువాయి...

తర్వాత వర్చువల్ పేమెంట్ అడ్రస్, క్యూఆర్ కోడ్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చని ప్రధాని వివరించారు. బ్యాంక్ ఖాతాలతో నేరుగా పని లేకుండానే ఈ సేవలను వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా లావాదేవీలకు పూర్తి భద్రత కల్పిస్తామని స్పష్టం చేశారు. అయితే ఈ సేవలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయనే అంశంపై తేదీని ప్రకటించలేదు. భారత్‌లో యూపీఐ సేవలు వేగంగా విస్తరిస్తున్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. గత ఏడాది యూపీఐ ద్వారా సుమారు ఆరు వందల నలభై మిలియన్ల లావాదేవీలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగిస్తున్న వీసా కార్డ్ సేవల కంటే కూడా యూపీఐ వినియోగం ఎక్కువగా ఉందని, అంతర్జాతీయ డిజిటల్ లావాదేవీల్లో సగానికి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రెండు రోజుల మలేసియా పర్యటనలో భాగంగా భారత్, మలేసియా మధ్య రక్షణ, వ్యాపారం, సహకారం, సెమీకండక్టర్ల సరఫరా వంటి కీలక రంగాల్లో పలు ఒప్పందాలు కుదిరాయి. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని దౌత్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జనం వాయిస్, తాండూరు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాండూరు పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. చరిత్రలోనే ఇంత చెత్తగా వ్యవహరించిన ముఖ్యమంత్రి మరొకరు లేరని కేటీఆర్ ఆరోపించారు. ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనలకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై మాట్లాడతారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం బూతులు మాట్లాడటమే తన రాజకీయ ఆయుధంగా మార్చుకున్నారని కేటీఆర్ విమర్శించారు. గత రెండేళ్లుగా మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టడమే తప్ప, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని దుయ్యబట్టారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఈ తరహా భాష వాడటం దురదృష్టకరమని అన్నారు. తాండూరులో నర్సింగ్ కాలేజీ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ కాలేజీని తీసుకెళ్లిన దొంగగా రేవంత్ రెడ్డి వ్యవహరించారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కేటీఆర్ కోరారు. ఈ ఎన్నికల్లో



కాంగ్రెస్‌ను ఓడించకపోతే రాబోయే మూడేళ్ల పాటు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని హెచ్చరించారు. ప్రజల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం.

## కీలక విషయాలు వెల్లడించిన శిఖా గోయెల్!



**జనం వాయిస్, హైదరాబాద్:**

హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంపై ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయెల్ కీలక విషయాలు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఓటుకు నోటు కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆమె ఖండించారు. రెండు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఆధారాలు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఆయా కేసులకు సంబంధించిన సాక్ష్యాలు, నమూనాలను గతంలోనే న్యాయస్థానాలకు అప్పగించినట్లు తెలిపారు. ముఖ్యంగా 2015లో నమోదైన ఏసీబీ కేసు విషయంలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మండిపడ్డారు. శనివారం ఉదయం 10.08 గంటల సమయంలో నాంపల్లి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు శిఖా గోయెల్ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని దాదాపు మధ్యాహ్నం 13.30 గంటల వరకు మంటలను ఆర్పినట్లు చెప్పారు. ప్రమాదం కారణంగా ల్యాబ్‌తో పాటు శిక్షణా హాల్, గ్రంథాలయం, మానవ వనరుల విభాగానికి చెందిన గదులు కూడా దెబ్బతిన్నట్లు వివరించారు. ఈ ఘటనపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, అగ్నిప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. జరిగిన ఆస్తి నష్టంపై అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారని, పూర్తి వివరాలు వచ్చిన తర్వాత ప్రజలకు వెల్లడిస్తామని చెప్పారు. ఎఫ్ఎస్ఎల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని శిఖా గోయెల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు కీలక కేసుల్లోని ఆధారాలు కాలిపోయాయన్న వార్తలు పూర్తిగా తప్పుడు సమాచారమని స్పష్టం చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించిన ఆధారాలు కూడా ఇప్పటికే కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. 2024 వరకు సేకరించిన పదహారు ఆధారాల్లో ఏడు మినహా మిగతావన్నీ న్యాయస్థానాలకు అప్పగించామని పేర్కొన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భద్రతా ప్రమాణాలు కఠినంగా పాటిస్తామని, అన్ని నమూనాలు, పరికరాలను అత్యంత సురక్షితంగా నిల్వ ఉంచుతామని తెలిపారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే, తమ బృందం అవసరమైన సమాచారాన్ని తిరిగి సేకరించి పునరుద్ధరించే సామర్థ్యం కలిగి ఉందని ఆమె వివరించారు.

# నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదల

- వైద్య విద్యకు ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం.
- ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులకు అవకాశం.
- మార్చి 8 వరకు దరఖాస్తుల స్వీకరణ.
- మే 3న ప్రవేశ పరీక్ష.

**జనం వాయిస్, న్యూఢిల్లీ:**

వైద్య విద్య చదవాలనుకునే లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రవేశ పరీక్షగా గుర్తింపు పొందిన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్సీ, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తో పాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ యూజీ 2026 రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రారంభించింది. అభ్యర్థులు నెల రోజులపాటు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మార్చి 8వ తేదీ రాత్రి తొమ్మిది గంటల వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అదే రోజు రాత్రి పదకొండు గంటల యాభై నిమిషాల వరకు ఫీజు చెల్లించే వెసులుబాటు కల్పించారు. దరఖాస్తుల్లో పొరపాట్లు సరిదిద్దుకునేందుకు మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు అవకాశం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నీట్ యూజీ 2026 ప్రవేశ పరీక్షను మే 3వ తేదీ ఆదివారం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు ఈ పరీక్ష జరగనుంది. వైద్య విద్య లక్ష్యంగా పెట్టుకున్న




విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, పరీక్షకు సంబంధించి పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సూచించింది.

# నామ్ నరేందర్...కామ్ సరెండర్"

- అమెరికా డీల్‌పై మోదీకి షర్మిల ఫైర్!.
- అమెరికాతో ప్రధాని మోదీ ఒప్పందంపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు.
- ఇది గ్రేట్ డీల్ కాదు, దేశానికి బ్లాక్ డీల్ అని వ్యాఖ్య.
- అమెరికా బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ.
- సున్నా సుంకాలతో స్వదేశీ పరిశ్రమలకు, రైతులకు తీవ్ర నష్టమని ఆందోళన.
- ఒప్పందం పూర్తి వివరాలను వెంటనే బయటపెట్టాలని డిమాండ్.



**జనం వాయిస్, విజయవాడ:**

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది 'గ్రేట్ డీల్' కాదని, దేశానికి 'బ్లాక్ డీల్' అంటూ మండిపడ్డారు. ప్రధాని తీరు "నామ్ నరేందర్ కామ్ సరెండర్" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అగ్రరాజ్యం బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. అమెరికా ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించడం ద్వారా భారత మార్కెట్‌ను వారికి అప్పగించినట్లేనని, దీని వల్ల స్వదేశీ పరిశ్రమలు, రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఎగుమతులపై అమెరికా సుంకాలు కేవలం 18 శాతం తగ్గిస్తే, అమెరికా దిగుమతులపై మనం సున్నా సుంకాలు పెట్టడం ఏ విధంగా న్యాయమని ప్రశ్నించారు. ఈ ఒప్పందంతో భారత్‌కు లాభం తక్కువగా ఉండి, అమెరికాకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని విమర్శించారు. "మేక్ ఇన్ ఇండియా" నినాదానికి మోదీ తిలోదకాలు ఇచ్చారని, రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ తీసుకుంటే మరింత సుంకాలు పెంచుతామని ట్రంప్ బెదిరించడమే ఈ ఒప్పందానికి కారణమని షర్మిల వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాలకు సమాన ప్రయోజనాలు కలిగించాలి కానీ, ఒక దేశానికి నష్టం చేసి మరో దేశానికి లాభం చేకూర్చేవి ఒప్పందాలు కాదని అన్నారు. భారత వాణిజ్య చరిత్రను తుంగలో తొక్కారని, కోట్లాది రైతు కుటుంబాల కంటే అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని షర్మిల విమర్శించారు. ఈ ఒప్పందం పూర్తి వివరాలను ప్రధాని వెంటనే దేశ ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అమెరికా నుంచి దిగుమతి కాబోయే అన్ని ఉత్పత్తులు, వాటిపై విధించే సుంకాల వివరాలను స్పష్టంగా వెల్లడించాలని కోరారు

# ఏపీలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో స్వల్ప మార్పులు



**జనం వాయిస్, అమరావతి:**

ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు అధికారులు వెల్లడించారు. రంజాన్ పండుగ సందర్భంగా మార్చి 20న జరగాల్సిన ఇంగ్లిష్ పరీక్షను మార్చి 21కి వాయిదా వేస్తున్నట్లు పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. మిగిలిన అన్ని పరీక్షలు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథావిధిగా జరుగుతాయని స్పష్టం చేశారు. పరీక్షల షెడ్యూల్ ప్రకారం మార్చి 16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకండ్ లాంగ్వేజ్, 21న ఇంగ్లిష్, 23న మ్యాథ్స్, 25న ఫిజికల్ సైన్స్, 27న బయాలజీ, 30న సోషల్ స్టడీస్, ఏప్రిల్ 1న వొకేషనల్ కోర్సులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నారు. అన్ని పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని అధికారులు తెలిపారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్

- విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు.
- 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి.
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక.
- విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి.

**జనం వాయిస్, పోలవరం:**

ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లాలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో 92 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం లోగా పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రంపచోడవరం మండలం దేవరపల్లిలోని గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో శనివారం ఉదయం అల్పాహారం తీసుకున్న అనంతరం విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించాయి. వెంటనే వారిని మారేడుమిల్లి, రంపచోడవరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు వెల్లడించారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేసిన అధికారులు అక్కడి ఆహారం, తాగునీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. మిగతా విద్యార్థులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై సంయుక్త తనిఖీ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ నుంచి సమగ్ర నివేదిక తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



# కులం పుట్టుకతో వచ్చేది.. కలిపే రాజకీయమే జనసేన దారి

**జనం వాయిస్, అనకాపల్లి:**

జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు, వైసీపీ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందే పద్ధతికి కాలం చెల్లిందని, ఇప్పటికైనా వైసీపీ తన వైఖరిని మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఉన్న 11 సీట్లు కూడా దక్కవని హెచ్చరించారు. కులం అనేది పుట్టుకతో వచ్చే సామాజిక వాస్తవికతే తప్ప ఎంపిక చేసుకునే అంశం కాదని వ్యాఖ్యానించారు. జనసేన సిద్ధాంతాలను వివరిస్తూ, సమాజంలో కులాల మధ్య విభేదాలు పెంచడం కాదు.. వాటిని కలిపే ఆలోచనకే తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పవన్ కల్యాణ్ సూచించిన 'కులాలను కలిపే దృక్కోణం'నే జనసేన మూల సిద్ధాంతమని చెప్పారు. ఇందుకు నిదర్శనంగా అనకాపల్లి, వైజాగ్ సౌత్ స్థానాల్లో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తావించారు. అనకాపల్లిలో కాపుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వగా, అన్ని వర్గాల సహకారంతో విజయం సాధించామన్నారు. విశాఖ సౌత్‌లోనూ బీసీ



అభ్యర్థికి టికెట్ ఇవ్వగా రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల శాతంతో గెలుపొందినట్లు గుర్తుచేశారు. వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ, కాపు కులానికి జరిగిన అన్యాయాలపై ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. గ్రేటర్ రాయలసీమలో పెద్ద సంఖ్యలో బలిజకాపులు ఉన్నా ఎంపీ, అసెంబ్లీ స్థానాలు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. వంగవీటి రంగా పేరును రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే వాడుకుంటున్నారని విమర్శించారు. 'కాపు నేస్తం' వంటి పథకాలకూ వైఎస్సార్ పేరు పెట్టడాన్ని తప్పుబట్టారు. ప్రస్తుత తరం రాజకీయాలను గమనిస్తోందని, పాతకాలపు కుల రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన

- జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు.
- అనకాపల్లి, వైజాగ్ సౌత్ సీట్ల ల కేటాయింపే ఇందుకు నిదర్శనమన్న ఎమ్మెల్సీ.
- కాపులకు వైసీపీ చేసిన అన్యాయంపై ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడరని ప్రశ్న.
- అంబటిని ఐకాన్‌గా చూపడం వల్లే వైసీపీ నష్టపోయిందని విమర్శ.
- పాత చింతకాయ పచ్చడి రాజకీయాలు చేస్తే 11 సీట్లు కూడా రావని హెచ్చరిక.

గుణపాఠం చెబుతారని నాగబాబు హెచ్చరించారు. కులాలను కలిపే దిశగా రాజకీయాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు

# లడ్డు వివాదంపై ధైర్యంగా మాట్లాడాలి.

## లడ్డూపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్న మంత్రి నాదెండ్ల



**జనం వాయిస్, తెనాలి:**

తిరుమల లడ్డు నెయ్యి కల్తీ వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందిన అంశం కాదని, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలతో ముడిపడిన అత్యంత సున్నితమైన విషయం అని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో మీడియాతో మాట్లాడిన మంత్రి, భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మరక్షణ అని పేర్కొన్నారు. ఈ వివాదంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన విచారణలో సీబీఐ సమర్పించిన నివేదిక వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చిందని ఆయన గుర్తుచేశారు. భారీ మొత్తంలో సరఫరా చేసిన నెయ్యిలో నాణ్యత లోపాలు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసిన తర్వాత కూడా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. అయోధ్యకు పంపిన లడ్డూల కోసం ప్రత్యేకంగా నెయ్యి వాడామని వైసీపీ నేతలు చెప్పడమే, తిరుమలలో వాడిన నెయ్యి నాణ్యతపై వారికి ముందే అవగాహన ఉందన్న అనుమానాలకు తావిస్తున్నదని మనోహర్ అన్నారు. హైదరాబాద్, పలమనేరు నుంచి ప్రత్యేకంగా నెయ్యి తెప్పించి పంపినట్లు చెప్పడం ద్వారా, గతంలో లడ్డూల తయారీలో ప్రజలను మోసం చేసిన వాస్తవాన్ని వారే అంగీకరించినట్టేనని విమర్శించారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత దాడులుగా మలచాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, సమాజం ఈ కుట్రను గమనించాలని మంత్రి కోరారు. పవన్ కల్యాణ్ ఉద్దేశం హిందూ ధర్మాన్ని కాపాడటమే తప్ప ఇతర మతాలను కించపరచడం కాదని స్పష్టం చేశారు. తప్పును అంగీకరించి క్షమాపణ చెప్పాల్సిన బదులు ప్రెస్‌మీట్లతో ఎదురుదాడి చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా పరిగణించి, మఠాధిపతులు, పీఠాధిపతులు, ధార్మిక పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని నాదెండ్ల మనోహర్ అభిప్రాయపడ్డారు.

# జమ్ముకశ్మీర్ బడ్జెట్‌పై విమర్శలు.



- బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణాకు సభ ప్రశంసలు
- తొలిసారి అసెంబ్లీలో దేవయాని రాణా ప్రసంగం.
- బడ్జెట్‌లో లోటుపాట్లు ఎత్తి చూపిన బీజేపీ ఎమ్మెల్యే.
- విద్య, విపత్తు నిర్వహణ కేటాయింపులపై ఆందోళన.
- విమర్శల మధ్యనూ అధికార, విపక్ష సభ్యుల ప్రశంసలు.

**జనం వాయిస్, శ్రీనగర్:**

కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్ బడ్జెట్‌పై కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీలో తొలిసారి ప్రసంగించిన ఆమె, బడ్జెట్‌లోని కీలక లోటుపాట్లను స్పష్టంగా ఎత్తిచూపారు. ఆసక్తికరంగా, అధికార పక్షానికి చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ ఎమ్మెల్యేలతో పాటు ఇతర పార్టీల సభ్యులు కూడా ఆమె ప్రసంగాన్ని ప్రశంసించారు. ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శుక్రవారం జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో రూ. ఒక లక్ష పదమూడు వేల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీనిపై శనివారం చర్చ ప్రారంభమవగా, ఉప ఎన్నికల్లో గెలిచి తొలిసారి సభలో అడుగుపెట్టిన దేవయాని రాణా తన తొలి ప్రసంగం చేశారు. స్పీకర్ అబ్దుల్ రహీమ్ రథర్ సభ్యులను ఆమె ప్రసంగాన్ని ప్రోత్సహించాలని కోరడంతో, సభ సుమారు పన్నెండు నిమిషాల పాటు నిశ్శబ్దంగా ఆమె మాటలను ఆలకించింది. బడ్జెట్‌లో విపత్తు నిర్వహణ, సహాయక చర్యల కోసం కేటాయింపులను సగానికిపైగా తగ్గించడాన్ని దేవయాని రాణా తీవ్రంగా తప్పుపట్టారు. విద్యా రంగానికి నిధులు తగ్గిస్తే పాఠశాలలు మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని, అప్పుడు పేద కుటుంబాల పిల్లలు ఎలా అభివృద్ధి చెందుతారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమలులోనూ ప్రభుత్వ విధానపరమైన లోపాలు ఉన్నాయని ఆమె విమర్శించారు. బడ్జెట్‌పై ఘాటుగా విమర్శలు చేసినప్పటికీ, అధికార ఎన్సీతో పాటు ఇతర పార్టీల ఎమ్మెల్యేలు దేవయాని రాణా తొలి ప్రసంగాన్ని బల్లలు చరిచి అభినందించారు. రాజకీయాలకు అతీతంగా ఆమె ప్రదర్శించిన విషయ పరిజ్ఞానం, సమతుల్య విమర్శల కారణంగా సభ అంతటా ప్రశంసలు అందుకోవడం విశేషంగా నిలిచింది.

RNI NO:TGTEL/26/A0383
డైనమిక్ జనం వాయిస్
తెలుగు దినపత్రిక WWW.JANAMVOICE.COM

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

- 4 కోట్ల నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం.
- ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి.

**జనం వాయిస్ ప్రతినిధి, ఉప్పల్:**



ఉప్పల్ నియోజకవర్గంలో చిల్కానగర్ డివిజన్లో 4 కోట్ల 34 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు డివిజన్లోని పలు కాలనీలా బస్తీలో సీ.సీ రోడ్ల నిర్మాణం నూతన వాటర్ డ్రైన్ ట్రంక్ లైన్ ఏర్పాటుకు పనులను ప్రారంభించారు .పలు అభివృద్ధి పనుల భాగంగా శంకర్ నగర్ హనుమాన్ టెంపుల్ నుండి మైసమ్మ టెంపుల్ మీదుగా నాగదేవత ఆలయము వరకు మరియు చిల్కానగర్ మజీద్ వరకు , సి.సి రోడ్ల నిర్మాణశీ కొరకు 54 లక్షల రూపాయల వ్యయంతో పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు .డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కమిటీ హాల్ నిర్మాణం ,కళ్యాణపురి కాలనీలో సి.సి రోడ్ల నిర్మాణం ,ఈస్ట్ కళ్యాణపురిలోని పార్కు నిర్మాణ ప్రారంభోత్సవం, ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం, బ్యాంకు కాలనీ సి.సి రోడ్డు మరియు వాటర్ డ్రైన్ పైప్ లైన్ నిర్మాణం ,బీరప్ప గడ్డ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ నుండి ప్రశాంత్ నగర్ వాటర్ ట్యాంక్ సిసి రోడ్డు నిర్మాణం, జహీర్ నగర్ పిస్తా హౌస్ నుండి విజ్ఞాన్ స్కూల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం, పలు కాలనీల అభివృద్ధికి శంకుస్థాపన కార్యక్రమాలు భారీగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఐదు సంవత్సరాలలో 119.34 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అత్యధికంగా చిలకల డివిజన్ కి నిధులు తేవడం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రజలతో మమేకమై డివిజన్ సమస్యలను ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు సాగరని అభినందించారు. డివిజన్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల సేకరణకు సహకరించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పలు కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డివిజన్లోని ప్రజల సమస్యలను సమస్యలను ఎప్పటికప్పుడు హామీ నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇప్పటికే అభివృద్ధి పనులు 90% పనులు పూర్తయి అని త్వరలో పూర్తి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో చిల్కానగర్ వివిధ కాలనీ, బస్తీ అధ్యక్ష కార్యదర్శులు టిఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.


# పనులు చేసే ప్రభుత్వం కావాలా-అభివృద్ధి విరోధకులు కావాలా?

- ♦ జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం.
- ♦ జమ్మికుంట ఇంటింటా ప్రచారంలో ప్రణవ్.

**జనం వాయిస్, జమ్మికుంట:**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది.వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తుంది.ప్రచారంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 25,26,27,28,12,22,23,24,7 వార్డులలో ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్ లో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వీధుల్లోతిరుగుతున్నప్పుడు అనేక సమస్యలు






ఎదురవుతున్నాయని,గత 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి ఏం చేయలేదని,ఇక్కడున్న ఎమ్మెల్యే కి సోషల్ మీడియాలో హైప్ తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని,సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పరిష్కారం చూపెడుతుందని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారికి ఆసరాగా నిలుస్తున్నారని,అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా ఉందని బిఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని,వార్డుల్లో ఉన్న డ్రైనేజ్,సీసీ రైడ్ రోడ్లు,ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల అభ్యర్థులు,వార్డ్ ఇంచార్జీలు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**జనం వాయిస్,జమ్మికుంట:**

- ప్రజలను మోసం చేసిన పాలనపై నిలదీయాలి.
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కటైనా అమలు చేయకుండా కాలం వెళ్లదీస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.జమ్మికుంట పట్టణంలోని 12, 22, 23, 24, 25, 30, 15వ వార్డుల్లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల వార్డు స్థాయి ప్రచార సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలారాడ ఒక్కసారి నిజంగా ఆలోచించండి అని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఒక్కటైనా అమలు చేశారా?" అని ప్రశ్నించారు. రైతుబంధు ఇప్పటివరకు రాలేదు తులం బంగారం హామీ మాటే మాయమైంది వృద్ధులకు ₹4,000 పెన్షన్ లేదువడ్లకు ₹500 బోనస్ అందలేదు.మహిళలకు ₹2,500 ఆర్థిక సాయం ఏమైంది?బతుకమ్మ చీరల జాడే లేదు.420 హామీలు ఇచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలి?" అని ఎమ్మెల్యే నిలదీశారు.రైతులు కార్మికులు యువతకు అన్యాయంకాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాలు కూడా సకాలంలో అందించలేని స్థితిలో ఉందని, రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ఎమ్మెల్యే ఎండగట్టారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బాకీ కార్డు'గా మారిన కాంగ్రెస్ ప్రభుత్వంకాంగ్రెస్ పాలన మొత్తం బకాయిల పాలనగా మారిందని పేర్కొంటూ, వివిధ వర్గాలకు సంబంధించిన బకాయిలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు.రైతుబంధు బకాయిలుసన్నబియ్యానికి బోనస్ బకాయిరైతు కూలీలకు చేయూతలేదునిరుద్యోగులకు .ఉద్యోగాలు లేవువిద్యా భరోసా కార్డు జాడలేదు ఆటో కార్మికులకు సాయం లేదు వృద్ధులు, వితంతువులకు పెన్షన్ పెంపు లేదు.బీడీ కార్మికులు, దివ్యాంగులకు పెరిగిన పెన్షన్ లేదు షాదీ ముబారక్ బకాయిలు విద్యార్థినిలకు స్కూటీలు లేవు.ఫీజు రీయింబర్స్‌మెంట్ రెండేళ్లుగా చెల్లించలేదు అని,ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలి?" అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.జమ్మికుంట ప్రజల కనీస అవసరాలపై హామీఇచ్చారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధి,తాగునీరు డ్రైనేజీ రోడ్లు,పారిశుధ్యం, వీధి దీపాలు,పేదల గృహాల సమస్యల పరిష్కారం కోసంబీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.ఎన్నికల సమయంలో మీ ఇంటి ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను వారి హామీలపై గట్టిగా ప్రశ్నించండి. మాయమాటలు నమ్మొద్దు" అని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.మన తెలంగాణను కాపాడుకోవాలంటే,హుజురాబాద్ నియోజకవర్గ గౌరవంనిలబెట్టాలంటే,జమ్మికుంట అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలి.అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సీఎం కప్‌లో జమ్మికుంట గర్ల్స్-1 క్రీడా సత్తా

- ■ ఖోఖోలో ప్రథమ బహుమతి కబడ్డీలో ద్వితీయ స్థానం.
- ■ ఇద్దరు విద్యార్థినులు జిల్లా స్థాయి కబడ్డీకి ఎంపిక.

**జనం వాయిస్,హుజూరాబాద్:**




హుజూరాబాద్ నియోజకవర్గం చెల్పూర్‌లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో జమ్మికుంట పట్టణానికి చెందిన జమ్మికుంట గర్ల్స్1 ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ ప్రదర్శించి ఘన విజయం సాధించారు. అంతర్ పాఠశాల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఖోఖో విభాగంలో ప్రథమ బహుమతి, కబడ్డీ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి పాఠశాలకు క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.ప్రతిభకు పట్టం కడుతూ నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో వివిధ మండలాల నుంచి వచ్చిన పాఠశాలలతో తీవ్ర పోటీని ఎదుర్కొన్నప్పటికీ, జమ్మికుంట గర్ల్స్1 విద్యార్థినులు సమిష్టి కృషితో విజయం సాధించడం విశేషంగా నిలిచింది. ముఖ్యంగా ఖోఖో పోటీల్లో ప్రత్యర్థి జట్లను చాకచక్యంగా ఓడిస్తూ మొదటి స్థానం దక్కించుకున్నారు. అదే విధంగా కబడ్డీ పోటీల్లో చివరి వరకు పోరాడి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఇంకా కబడ్డీ విభాగంలో అత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకున్న ఇద్దరు విద్యార్థినులు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు మరింత గర్వకారణంగా మారింది. ఇది పాఠశాలలో అందిస్తున్న క్రమబద్ధమైన క్రీడా శిక్షణకు నిదర్శనంగా పలువురు ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులు కూడా క్రీడల్లో సత్తా చాటగలరని ఈ విజయం నిరూపించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలనిఆకాంక్షించారు.జమ్మికుంట గర్ల్స్1 విద్యార్థినుల ఈ విజయం పాఠశాలకే కాకుండా జమ్మికుంట పట్టణానికి క్రీడా రంగంలో మరింత గుర్తింపు తీసుకువచ్చిందని స్థానికులు అభినందనలు తెలియజేశారు.

# ఫోటోగ్రఫీ రంగంలో జమ్మికుంట వాసికి అరుదైన గౌరవం


**- విజయగిరి రాంబాబుకు 'హానర్' పురస్కారం**

**జనం వాయిస్,జమ్మికుంట:**

ఫోటోగ్రఫీ రంగంలో తనదైన ముద్ర వేస్తూ, అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్న కరీంనగర్ జిల్లా, జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబు మరో ప్రతిష్టాత్మక మైలురాయిని అధిగమించారు. సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో, ఆదివారం రోజున హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు గౌరవప్రదమైన 'హానర్' ధ్రువీకరణ పత్రాన్ని ప్రదానం చేశారు.

**- ప్రముఖుల చేతుల మీదుగా సత్కారం.**

ఫోటోగ్రఫీలోని వివిధ విభాగాల్లో రాంబాబు కనబరుస్తున్న సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాన్ని గుర్తించిన అకాడమీ ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. ఈ వేడుకలో ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, జేఎన్‌యూ హెచ్‌ఓడీ ఏ.ఆర్. కమల్ రాయ్, ఎం.సి. శేఖర్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ జాతీయ అధ్యక్షుడు జి.ఆర్. సత్యనారాయణ, ఏ.కే. అగర్వాల్ తదితరులు పాల్గొని రాంబాబును ఘనంగా సత్కరించారు.



**- అవార్డుల పరంపర.**

రాంబాబు గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ప్రస్తుత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్వహించిన పలు రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొని తన ప్రతిభతో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. తాజా అంతర్జాతీయ స్థాయి గుర్తింపుతో ఆయన కీర్తి కిరీటంలో మరో విదేశీ గౌరవం చేరినట్లయింది. ఈ సందర్భంగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు, మిత్రులు మరియు ప్రముఖులు రాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ విజయం తోటి ఫోటోగ్రాఫర్లకు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.



# బామ్మ చెప్పే కథలు..బాల్యానికి బంగారు జ్ఞాపకాలు



జనం వాయిస్:

తరం నుంచి తరానికి సాగిన కథల వారసత్వం బామ్మ చెప్పే కథలు తెలుగు ఇళ్లలో ఒకప్పుడు ప్రతిరోజూ జరిగే పండుగలాంటివని పెద్దలు గుర్తుచేస్తున్నారు. సాయంత్రం చీకటి పడగానే దీపం వెలిగించి, పిల్లల్ని చుట్టూ కూర్చోబెట్టి బామ్మ చెప్పే కథలు బాల్యానికి ఆత్మలా మారేవి. రాజులురాక్షసులు, జంతు కథలు, ధర్మఅధర్మాల గాథలు పిల్లల ఊహాశక్తిని రెక్కలు కట్టేవని వారు చెబుతున్నారు. మాటల మధ్యలో వచ్చే బామ్మ చిరునవ్వు, హెచ్చరికలు, ఆశీర్వాదాలు కథలకన్నా గొప్ప పాఠాలుగా నిలిచేవని అంటున్నారు. నీతి, విలువలు నేర్పిన మౌన గురువు బామ్మ కథలు వినోదం మాత్రమే కాకుండా జీవన విలువల పాఠశాలగా పనిచేశాయని సామాజిక నిపుణులు చెబుతున్నారు. నిజాయితీ, సహనం, ధైర్యం, దయ వంటి గుణాలు కథల రూపంలో పిల్లల మనసుల్లో నాటుకుపోయేవని పేర్కొంటున్నారు. తప్పు చేస్తే దాని ఫలితం, మంచి చేస్తే దక్కే గౌరవం కథల ద్వారా సహజంగానే అర్థమయ్యేదని అంటున్నారు. ఉపదేశాల్లా కాకుండా కథలుగా చెప్పడం వల్ల పిల్లలు ఆసక్తిగా విని, ఆచరణలో పెట్టేవారని వారు గుర్తుచేస్తున్నారు.



**– మనసుకు భరోసా, కుటుంబానికి బంధం**

బామ్మ కథలు పిల్లల మనసుకు భద్రత, ధైర్యాన్ని ఇచ్చేవని మానసిక నిపుణులు చెబుతున్నారు. నిద్రకు ముందు చెప్పే కథలు భయాలను దూరం చేసి ప్రశాంత నిద్రను తీసుకొచ్చేవని పేర్కొంటున్నారు. తరం మధ్య అనుబంధాన్ని బలపరిచే వంతెనలా ఈ కథలు పనిచేశాయని, కుటుంబంలో ప్రేమ, గౌరవం పెంచాయని వారు అంటున్నారు. బామ్మ ఒడిలో తల పెట్టుకుని కథ వినడం పిల్లలకు లభించిన అపూర్వమైన భావోద్వేగ అనుభవమని అభిప్రాయపడుతున్నారు. డిజిటల్ యుగంలో మరిచిపోతున్న సంప్రదాయం నేటి కాలంలో మొబైల్, టీవీ, డిజిటల్ కథల మధ్య బామ్మ చెప్పే కథలు మెల్లగా కనుమరుగవుతున్నాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, ఈ సంప్రదాయాన్ని మళ్లీ జీవింపజేయాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. రోజుకు కొద్దిసేపైనా పెద్దలు పిల్లలకు కథలు చెప్పడం అలవాటు చేస్తే బాల్యం మరింత సంపూర్ణంగా మారుతుందని అంటున్నారు. బామ్మ చెప్పే కథలు కేవలం కథలు మాత్రమే కాదు; అవి మన సంస్కృతి, మన విలువలు, మన మూలాలను గుర్తుచేసే జీవంత జ్ఞాపకాలని పెద్దలు భావోద్వేగంగా చెబుతున్నారు.

# సొరకాయ తేలికైన ఆహారం,



తెలుగు వంటల్లో సొరకాయకు ఉన్న స్థానం సొరకాయ తెలుగు ఇళ్లలో తరచూ వండుకునే కూరగాయల్లో ఒకటి. తేలికైన రుచి, త్వరగా జీర్ణమయ్యే స్వభావం వల్ల చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ అనుకూలంగా ఉంటుంది. పప్పు, కూర, చట్నీ, పులుసు ఇలా ఎన్నో రూపాల్లో సొరకాయ వంటకాలు తయారు చేస్తుంటారు. తక్కువ ఖర్చుతో లభించే ఈ కూరగాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నీటి శాతం అధికం శరీరానికి చల్లదనం సొరకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి చల్లదనం ఇస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వేసవిలో డీహైడ్రేషన్ నివారణకు ఇది సహాయపడుతుందని సూచిస్తున్నారు. శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంలో ఉంచడంలో సొరకాయ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటున్నారు. వేడి, అలసట ఎక్కువగా అనిపించే వారికి సొరకాయ వంటకాలు ఉపశమనంగా మారుతాయని నిపుణుల అభిప్రాయం.

## సంపూర్ణ ఆరోగ్యానికి మేలు



**- జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి మేలు.**

సొరకాయలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గడంలో ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. అలాగే పొటాషియం ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సొరకాయ ఉపయోగపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. తక్కువ కొవ్వు, తక్కువ కేలరీలతో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉన్నవారికి ఇది మంచి ఎంపికగా నిలుస్తుందని చెబుతున్నారు. సరైన వంట విధానం, జాగ్రత్తలు అవసరం సొరకాయను బాగా కడిగి, తొక్క తీసి తాజాగానే వండుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చాలా చేదుగా ఉన్న సొరకాయను వండకుండా పారేయాలని హెచ్చరిస్తున్నారు, ఎందుకంటే అది ఆరోగ్యానికి హానికరం కావచ్చని చెబుతున్నారు. తక్కువ నూనెతో, తక్కువ మసాలాలతో వండుకుంటే పోషకాలు నిల్వ ఉంటాయని సూచిస్తున్నారు. వారానికి రెండు నుంచి మూడు సార్లు సొరకాయను ఆహారంలో చేర్చుకుంటే శరీరానికి తేలికపాటి శక్తి, ఆరోగ్యం రెండూ లభిస్తాయని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.






# అఫ్గాన్‌పై న్యూజిలాండ్ విజయం

## సీఫెర్ట్ ఫిఫ్టీతో కివీస్ దూకుడు!

జనం వాయిస్, స్పోర్ట్స్:

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా చెన్నై వేదికగా జరిగిన కీలక మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు అఫ్గానిస్థాన్‌పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ 17.5 ఓవర్లలోనే 5 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన టిమ్ సీఫెర్ట్ 65 పరుగులతో జట్టును విజయపు దారిలో నడిపించాడు. అతడికి గ్లెన్ ఫిలిప్స్ 42, మార్క్ చాప్‌మన్ 28, డారిల్ మిచెల్ 25 నాటౌట్‌గా మంచి సహకారం అందించారు. అఫ్గానిస్థాన్ బౌలింగ్ విభాగంలో ముజీబ్ రెహమాన్ రెండు వికెట్లు పడగొట్టగా, ఒమర్జాయ్, రషీద్ ఖాన్, మహమ్మద్ నబీ ఒక్కో వికెట్ తీశారు. అయినప్పటికీ కీలక సమయంలో పరుగుల నియంత్రణలో విఫలమవడంతో అఫ్గాన్ బౌలర్లు కివీస్ దూకుడును అడ్డుకోలేకపోయారు. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. గుల్బాదిన్ నబీ 63 పరుగులతో అర్ధశతకం సాధించి జట్టుకు పోటీదగ్గర స్కోర్ అందించాడు. సెదిఖుల్లా అటల్ 29, రెహమానుల్లా గుర్బాజ్ 27, దార్విష్ రసూలీ 20 పరుగులతో మద్దతిచ్చారు. మూడో వికెట్‌కు అటల్, గుల్బాదిన్ కలిసి 79 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం కీలకంగా మారింది. చివర్లో ఒమర్జాయ్ 14 పరుగులు చేసి రనౌట్ కావడం అఫ్గాన్‌కు కొంత నష్టం చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో ఫెర్గూసన్ రెండు వికెట్లు తీయగా, హెన్రీ, డఫీ, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీసి అఫ్గాన్ పరుగుల వేగాన్ని కట్టడి చేశారు. ఈ విజయంతో కివీస్ తమ గ్రూప్‌లో పాయింట్ల పట్టికలో బలమైన స్థానం సంపాదించుకుంది.



# అభిమానులకు గుడ్ న్యూస్

## టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో ఆడేందుకు పాక్ ఓకే చెప్పినట్టే!

జనం వాయిస్, స్పోర్ట్స్:

క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌పై నెలకొన్న ఉత్కంఠకు దాదాపు తెరపడినట్టే. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఈ హైవోల్టేజ్ పోరు ఫిబ్రవరి 15న జరగడం దాదాపు ఖాయమైంది. కొలంబో వేదికగా ఈ మ్యాచ్ నిర్వహణకు సంబంధించి తుది ఏర్పాట్లు జరుగుతున్నాయని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం జరుగుతున్న చర్చలు అనుకూలంగా సాగుతున్నాయని, మ్యాచ్ జరగే అవకాశం చాలా ఎక్కువగా ఉందని సమాచారం. అంతకుముందు బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ ప్రభుత్వం షరతులు విధించడంతో పీసీబీ తొలుత మ్యాచ్‌కు నిరాకరించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి తీవ్రంగా స్పందించింది. ఎంపిక చేసిన మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడతామన్న వైఖరి ప్రపంచ స్థాయి టోర్నమెంట్ ఆత్మకు విరుద్ధమని స్పష్టం చేస్తూ, దీని వల్ల పాకిస్థాన్ క్రికెట్‌కు దీర్ఘకాలిక నష్టాలు తప్పవని హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో రెండు బోర్డుల మధ్య చర్చలు ముమ్మరమై, మ్యాచ్ నిర్వహణ దిశగా పరిస్థితులు అనుకూలంగా మారాయి. టోర్నమెంట్ ఆరంభంలో పాకిస్థాన్ నెదర్లాండ్స్‌పై అతికష్టం మీద విజయం సాధించగా, భారత్ తమ తొలి మ్యాచ్‌లో యూఎస్‌ఏపై సూర్యకుమార్ యాదవ్ మెరుపు ఇన్నింగ్స్‌తో పాటు మహమ్మద్ సిరాజ్ కీలక బౌలింగ్‌తో గెలుపు అందుకుంది. గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్‌తో పాటు నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్ఏ జట్లు ఉన్నాయి. భారత్‌తో కలిసి శ్రీలంక సహ-ఆతిథ్యం ఇస్తుండగా, పాకిస్థాన్ తన మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడనుంది. ఫిబ్రవరి 15న జరగనున్న ఈ మ్యాచ్‌పై ఇప్పటికే అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది.

# అండర్-19 ప్రపంచకప్ 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'..

## భారత యువ త్రయం మెరిసింది..!



జనం వాయిస్, స్పోర్ట్స్:

అంతర్జాతీయ క్రికెట్ మండలి 2026 అండర్-19 పురుషుల ప్రపంచకప్‌కు సంబంధించిన 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'ను ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక జట్టులో భారత్ నుంచి ముగ్గురు యువ ఆటగాళ్లు చోటు దక్కించుకోవడం విశేషం. టోర్నీ అంతా అద్భుతంగా రాణించిన వైభవ్ సూర్యవంశీ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచి ప్రత్యేక గుర్తింపు సాధించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్‌లో అతడు కేవలం 80 బంతుల్లో 175 పరుగులు చేసి మ్యాచ్ ఫలితాన్ని ఒంటిచేత్తో మలిచాడు. భారత్ నుంచి వైభవ్‌తో పాటు ఆల్‌రౌండర్ కనిష్క్ చౌహాన్, స్పిన్నర్ హెనిల్ పటేల్ ఈ జట్టులో చోటు సంపాదించారు. కనిష్క్ బ్యాట్, బంతితో కీలక మ్యాచ్‌ల్లో జట్టుకు అండగా నిలిచాడు. హెనిల్ పటేల్ టోర్నీ మొత్తం 11 వికెట్లు పడగొట్టి, యూఎస్‌ఏపై మ్యాచ్‌లో 16 పరుగులకే 5 వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు. రన్నరప్‌గా నిలిచిన ఇంగ్లండ్ నుంచి ముగ్గురు ఆటగాళ్లు ఎంపికయ్యారు. టోర్నీలో 66 సగటుతో 330 పరుగులు చేసిన థామస్ రేవ్‌ను ఈ జట్టుకు కెప్టెన్, వికెట్‌కీపర్‌గా ఎంపికించారు. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అతడు సాధించిన అజేయ శతకం ఇంగ్లండ్ ఫైనల్ చేరడానికి కీలకమైంది. అలాగే 444 పరుగులతో టోర్నీలో అత్యధిక స్కోరర్‌గా నిలిచిన బెన్ మాయెస్, 16 వికెట్లతో టాప్ బౌలర్‌గా నిలిచిన మ్యానీ లమ్స్‌డెన్ కూడా ఈ జట్టులో ఉన్నారు. సెమీఫైనల్ వరకు దూసుకెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచిన ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. రెండు సెంచరీలతో ఆకట్టుకున్న ఫైసల్ ఖాన్ షినోజాదా, 14 వికెట్లతో ప్రభావం చూపిన నూరిస్తానీ ఒమర్జాయ్ ఎంపికయ్యారు. వీరితో పాటు ఆస్ట్రేలియా నుంచి ఆలివర్ పీక్, పాకిస్థాన్ నుంచి అలీ రజా, వెస్టిండీస్ నుంచి విటెల్ లాప్స్, శ్రీలంక నుంచి విరన్ చాముదిత ఈ జాబితాలో ఉన్నారు. మాజీ దిగ్గజాలు ఇయాన్ బిషప్, ఆండీ ఫ్లవర్‌లతో కూడిన నిపుణుల ప్యానెల్ ఈ 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'ను ఎంపిక చేసింది.

# బాక్సింగ్ టోర్నీలో తెలంగాణ బాక్సర్లకు కాంస్యాలు.

## అంతర్జాతీయ వేదికపై సత్తా చాటిన యువత..!



జనం వాయిస్, స్పోర్ట్స్:

స్పెయిన్‌లోని లా నూసియా వేదికగా జరిగిన బాక్సమ్ ఎలైట్ ఇంటర్నేషనల్ టోర్నీలో తెలంగాణ బాక్సర్లు సత్తా చాటారు. ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పోటీల్లో తెలంగాణ స్టార్ బాక్సర్ మహ్మద్ హుస్సాముద్దీన్ పురుషుల 60 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. శనివారం జరిగిన సెమీఫైనల్లో హుస్సాముద్దీన్ కెనడాకు చెందిన కియోమా అలీ అహ్మదియా చేతిలో 05తో ఓడినప్పటికీ, ఈ స్థాయి టోర్నీలో సెమీస్ వరకు చేరడం గొప్ప ఘనతగా క్రీడా వర్గాలు అభినందిస్తున్నాయి. ఇదే టోర్నీలో పురుషుల 55 కేజీల విభాగంలో జాదుమణి సింగ్, 54 కేజీల విభాగంలో హితేశ్ గులియా కూడా సెమీఫైనల్స్‌లో పోరాడి కాంస్య పతకాలు సాధించారు. బలమైన అంతర్జాతీయ బాక్సర్లతో తలపడుతూ మెరుగైన ప్రదర్శన కనబరిచిన భారత యువ బాక్సర్ల ఆటతీరు అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్యంగా తెలంగాణ నుంచి వచ్చిన హుస్సాముద్దీన్ ఈ టోర్నీలో చూపిన ధైర్యం, ఫైటింగ్ స్పిరిట్‌పై కోచ్‌లు, క్రీడాభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మహిళల విభాగంలో భారత బాక్సర్లు మరింత బలమైన ప్రదర్శన కనబరిచారు. 75 కేజీల సెమీఫైనల్లో లవ్లీనా బోర్గోహైన్ గెలిచి ఫైనల్లోకి ప్రవేశించగా, ప్రీతి పవార్, పూనమ్, మంజు రాణి, నీతూ గంగాస్, అరుంధతి చౌదరీ కూడా ఫైనల్స్‌కు చేరుకోవడం విశేషం. అంతర్జాతీయ వేదికపై భారత బాక్సింగ్ జట్టు చూపిస్తున్న ఈ స్థిరమైన ప్రదర్శన, రాబోయే పెద్ద టోర్నీల్లో మెడల్స్ ఆశలను మరింత బలపరుస్తోందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# టీమిండియాకు బిగ్ షాక్..

## - మ్యాచ్ మధ్యలోనే అస్వస్థతకు గురైన స్టార్ ఓపెనర్!



జనం వాయిస్, స్పోర్ట్స్:

టీ20 ప్రపంచకప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత జట్టును అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వైరల్ ఫీవర్ కారణంగా అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్‌కు దూరమవ్వగా, ఇప్పుడు యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా అనారోగ్యంతో జట్టుకు అందుబాటులో లేకపోయాడు. అమెరికాతో జరిగిన మ్యాచ్ సందర్భంగా అభిషేక్ కడుపు నొప్పితో బాధపడుతూ మ్యాచ్ మధ్యలోనే మైదానం వీడాల్సి రావడం అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అతని స్థానంలో సంజూ శాంసన్ ఫీల్డింగ్‌కు దిగాడు. జట్టు వైద్య బృందం తెలిపిన వివరాల ప్రకారం అభిషేక్ పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, పూర్తిగా కోలుకుంటున్నాడని సమాచారం. పేసర్ మహ్మద్ సిరాజ్ కూడా స్పందిస్తూ, ఈ నెల 12న నమీబియాతో జరిగే కీలక మ్యాచ్ నాటికి అభిషేక్ అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశాడు. అయితే వరుసగా ఆటగాళ్లు అనారోగ్యం, గాయాల బారిన పడటం జట్టు కాంబినేషన్‌పై ప్రభావం చూపుతోంది. ఈ వరల్డ్ కప్‌లో అభిషేక్ శర్మకు ఆరంభం నిరాశాజనకంగా మారింది. అమెరికాతో జరిగిన తన తొలి సీనియర్ ఐసీసీ మ్యాచ్‌లో ఒక్క బంతి ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు. దీనికి తోడు అనారోగ్యం కూడా వెంటాడడంతో యువ ఓపెనర్‌పై ఒత్తిడి పెరిగింది. మరోవైపు హర్షిత్ రాణా మోకాలి గాయంతో టోర్నీకి దూరమవ్వగా, వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్‌పై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. కీలక ఆటగాళ్లు త్వరగా కోలుకుంటేనే భారత్ టైటిల్ రేసులో నిలబడగలదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పూజా హెగ్డేకే సవాల్ విసిరిన బుడతడు.




జనం వాయిస్, సినిమా:

సోషల్ మీడియాలో ఎప్పుడు ఏ వీడియో ట్రెండ్ అవుతుందో చెప్పడం కష్టమే. అలాంటి కోవలోకి తాజాగా మరో సరదా వీడియో చేరింది. బుట్టబొమ్మ పూజా హెగ్డే నటించిన 'కూలీ' సినిమాలోని హిట్ సాంగ్ 'మౌనికా'కు ఓ చిన్నారి వేసిన స్టెప్పులు ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. పూజా హెగ్డేకు ఏమాత్రం తగ్గకుండా స్టేజ్‌పై దూకుడుగా డ్యాన్స్ చేస్తూ ఆ బుడతడు చూపించిన ఎనర్జీ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఓ ఈవెంట్‌కు పూజా హెగ్డే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అభిమానుల కోరిక మేరకు పూజా 'మౌనికా' పాటకు వేదికపై డ్యాన్స్ చేయడం మొదలుపెట్టారు. అదే సమయంలో స్టేజ్‌పైకి వచ్చిన ఓ చిన్నారి పూజాతో పాటు స్టెప్పులు వేయడం ప్రారంభించాడు. మొదట సరదాగా మొదలైన ఆ డ్యాన్స్ క్రమంగా ప్రేక్షకులను అలరించే స్థాయికి చేరింది. చిన్న వయసులోనే అదిరిపోయే టైమింగ్, ఎక్స్‌ప్రెషన్స్‌తో ఆ బుడతడు వేసిన స్టెప్పులు అక్కడున్నవారిని ఆశ్చర్యపరిచాయి. పూజా హెగ్డే కూడా ఆ పిల్లాడి డ్యాన్స్‌ను చూసి చిరునవ్వుతో ప్రోత్సహిస్తూ ఎంకరేజ్ చేయడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇద్దరూ కలిసి డ్యాన్స్ చేస్తున్న ఆ క్షణాలు అభిమానులకు ప్రత్యేకంగా నచ్చాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో "బుడతడు పూజాకే సవాల్ విసిరాడు", "ఫ్యూచర్ డ్యాన్స్ స్టార్ ఇదే" అంటూ నెటిజన్లు సరదా కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఇప్పటికే 'మౌనికా' పాటకు సోషల్ మీడియాలో రీల్స్, డ్యాన్స్ ఛాలెంజ్‌లు ట్రెండ్ అవుతుండగా.. ఈ చిన్నారి వీడియో ఆ ట్రెండ్‌కు మరింత ఊపు ఇచ్చింది. సెలబ్రిటీలు చేసే డ్యాన్స్‌లకే కాదు.. ఇలా సాధారణ పిల్లలు చేసే పర్ఫార్మెన్స్‌లు కూడా జనాలకు ఎంతగా నచ్చుతాయో ఈ వీడియో మరోసారి నిరూపించింది.

## క్రేజీ రామ్-కామ్.. 'విత్ లవ్' మూవీపై అనిల్ రావిపూడి ప్రశంసల జల్లు!!

జనం వాయిస్, సినిమా:

టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా విడుదలైన తమిళ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'విత్ లవ్'పై ప్రశంసల వర్షం కురిపించారు. ఫిబ్రవరి 6, 2026న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రాన్ని చూసిన అనంతరం సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకుంటూ మూవీ యూనిట్‌ను అభినందించారు. ఇటీవల కాలంలో వచ్చిన ఆహ్లాదకరమైన, చక్కని రొమాంటిక్ కామెడీల్లో 'విత్ లవ్' ఒకటి అని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా తెలుగు వెర్షన్‌లోని డైలాగులు చాలా సందర్భోచితంగా, నీట్‌గా ఉన్నాయని అనిల్ రావిపూడి కొనియాడారు. టూరిస్ట్ ఫ్యామిలీ ఫేమ్ దర్శకుడు మదన్ ఈ కథను ఎంతో సెన్సిటివ్‌గా తెరకెక్కించారని, డెబ్యూ డైరెక్టర్ అయినప్పటికీ అతని పనితీరు ప్రశంసనీయం అని అన్నారు. హీరో అభిషన్ జీవింత్, హీరోయిన్ అనస్వర రాజన్ తమ పాత్రల్లో ఒదిగిపోయి సహజంగా నటించారని పేర్కొంటూ వారి పెర్ఫార్మెన్స్ సినిమాకు పెద్ద ప్లస్ అయ్యిందని చెప్పారు. ఇక సంగీత దర్శకుడు షాన్ రోల్డన్ అందించిన మ్యూజిక్ కథకు మంచి ఎమోషన్‌ను జోడించిందని, నేపథ్య సంగీతం కూడా కొన్ని సన్నివేశాలను మరింత ఎలివేట్ చేసిందని ప్రశంసించారు. ప్రేమించిన వ్యక్తులకు గతంలో తమ భావాలను చెప్పలేకపోయిన ఇద్దరు వ్యక్తులు మళ్లీ కలిసినప్పుడు వారి జీవితాల్లో చోటు చేసుకునే సంఘటనల చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుందని, సింపుల్‌గా చెప్పాలంటే ఇది హార్ట్ టచ్ చేసే లవ్ స్టోరీ అని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చిన రానా దగ్గుబాటి, సురేష్ ప్రొడక్షన్స్, ఏషియన్ సినిమాస్‌తో పాటు నిర్మాత సౌందర్య రజనీకాంత్ బృందానికి కూడా అనిల్ రావిపూడి ప్రత్యేక అభినందనలు తెలిపారు. చిన్న కథతో పెద్ద భావోద్వేగాన్ని పండించిన ఈ సినిమా తెలుగులోనూ మంచి స్పందన తెచ్చుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.






## ముఖం ప్రభాస్‌ది.. శరీరం ఎవరిది?

## 'రాజాసాబ్' బాడీ డబుల్ సీన్లపై నెటిజన్ల ట్రోలింగ్!!

జనం వాయిస్, సినిమా:

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' సినిమా ప్రస్తుతం ఓటీటీ వేదికగా సందడి చేస్తోంది. థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం డిజిటల్ రిలీజ్ తర్వాత మళ్లీ చర్చల్లోకి వచ్చింది. అయితే ఈసారి సినిమాపై ప్రశంసలకన్నా విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రభాస్ బాడీ డబుల్ వాడకంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరుగుతోంది. ఓటీటీలో హై-డెఫినిషన్ క్వాలిటీలో సినిమా చూసిన ప్రేక్షకులు ప్రతి సన్నివేశాన్ని సూక్ష్మంగా గమనిస్తున్నారు. కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌లు, డ్యాన్స్ మూమెంట్స్‌లో ప్రభాస్ స్థానంలో బాడీ డబుల్‌ను ఉపయోగించి, ఫేస్ స్వాప్ లేదా హెడ్ రీప్లేస్‌మెంట్ టెక్నాలజీతో ప్రభాస్ ముఖాన్ని అతికించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించిన స్క్రీన్‌షాట్లు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మేకర్స్‌పై విమర్శల వర్షం కురిపిస్తున్నాయి. దీనితో పాటు సినిమాల్లో కనిపిస్తున్న కంటిన్యూటీ లోపాలు కూడా ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. కొన్ని సీన్లలో ప్రభాస్ గడ్డంతో కనిపించి, మరుసటి సీన్‌లో ఒక్కసారిగా క్లీన్ షేవ్ లుక్‌లోకి మారిపోవడం, నడక శైలిలో తేడాలు ఉండటం వంటి విషయాలు నెటిజన్లు ఎత్తిచూపుతున్నారు. థియేటర్ వెర్షన్‌లో లేని కొన్ని 'ఓల్డ్ గెటప్' సీన్లను ఓటీటీ కోసం ఎక్స్‌టెండెడ్ కట్‌గా జోడించినప్పటికీ, వాటిలో కూడా విజువల్ క్వాలిటీ బాగాలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ బాడీ డబుల్ వ్యవహారంపై దర్శకుడు మారుతి గతంలో స్పందించారు. నేటి కాలంలో హీరోల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా డూప్స్ వాడటం సాధారణమే అని ఆయన సమర్థించుకున్నారు. అయితే ఇంత పెద్ద పాన్ ఇండియా స్టార్ విషయంలో గ్రాఫిక్స్ పనితీరు మరింత మెరుగ్గా ఉండాల్సిందని ప్రభాస్ అభిమానులు అంటున్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే తమ హీరో ట్రోలింగ్‌కు గురవుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## కన్నడ చిత్రసీమలోకి మీనాక్షి ఎంట్రీ?



మరో భాషలోనూ అదృష్టం పరీక్షించుకోబోతోందా..

జనం వాయిస్, సినిమా:

టాలీవుడ్‌లో అతి తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న యువ నటి మీనాక్షి చౌదరి ఇప్పుడు కన్నడ చిత్రసీమలో అడుగుపెట్టబోతోందన్న వార్తలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. రక్షిత్ శెట్టి నటించిన సూపర్ హిట్ చిత్రం '777 చార్లీ'కి సీక్వెల్‌గా రూపొందుతున్న కొత్త చిత్రంలో హీరోయిన్‌గా మీనాక్షిని ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముందని టాక్. ఇదే నిజమైతే మీనాక్షి కెరీర్‌లో ఇది మరో కీలక మైలురాయిగా నిలవనుంది. ఇటీవల కాలంలో తెలుగులో వరుస విజయాలతో దూసుకుపోతున్న మీనాక్షి పేరు ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో వినిపిస్తోంది. 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్', 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి చిత్రాలు ఆమె ఖాతాలో భారీ విజయాలుగా నిలిచాయి. ముఖ్యంగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో మీనాక్షి క్రేజ్ ఒక్కసారిగా నెక్స్ట్ లెవల్‌కు వెళ్లిందని చెప్పొచ్చు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించడంతో పాటు, ఆమెను స్టార్ హీరోయిన్ల జాబితాలో నిలబెట్టింది. ఇదే సమయంలో మొన్న సంక్రాంతికి విడుదలైన 'అనగనగా ఒక రాజు' కూడా పాజిటివ్ టాక్‌ను దక్కించుకుని వంద కోట్ల క్లబ్‌లో చేరిందన్న వార్తలు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి. చిన్న కథతో తెరకెక్కిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు మీనాక్షి నటనకు మరోసారి మంచి పేరు తీసుకొచ్చింది. ప్రస్తుతం ఆమె నాగచైతన్యతో 'వృషకర్మ'తో పాటు మరో రెండు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. టాలీవుడ్‌లో ఫుల్ ఫామ్‌లో ఉన్న ఈ భామ, కన్నడలోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటే అక్కడి ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## సంక్రాంతి హిట్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఓటీటీలోకి..

జనం వాయిస్, సినిమా:

సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ ఏడాది టాలీవుడ్‌లో విడుదలైన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి సందడి చేశాయి. ప్రభాస్ నటించిన 'ది రాజాసాబ్', చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి', నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు', మాస్ మహారాజా రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' వంటి సినిమాలు వరుసగా థియేటర్లలోకి వచ్చాయి. పండుగ సీజన్ క్రేజ్‌ను క్యాష్ చేసుకున్న ఈ చిత్రాలు థియేటర్లలో మంచి వసూళ్లు సాధించాయి. ఇప్పటికే ప్రభాస్, శర్వానంద్ నటించిన చిత్రాలు ఓటీటీలోకి వచ్చేశాయి. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సినిమాల స్ట్రీమింగ్ తేదీలను కూడా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే రవితేజ నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఓటీటీ రిలీజ్‌పై మాత్రం ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.




ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా థియేటర్లలో ఓ మోస్తరు టాక్ తెచ్చుకున్నప్పటికీ, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుని స్థిరమైన కలెక్షన్లు సాధించింది. తాజా ఇండస్ట్రీ టాక్ ప్రకారం ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 దక్కించుకున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 13 నుంచి స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే ఛాన్స్ ఉందని అంటున్నారు. దర్శకుడు కిషోర్ తిరుమల తెరకెక్కించిన ఈ చిత్రంలో రవితేజ సరసన డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ హీరోయిన్లుగా నటించగా, సునీల్, మురళీధర్ గౌడ్, వెన్నెల కిషోర్, సత్య తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఓటీటీలోనూ అదే స్థాయిలో ఆదరణ పొందుతుందా లేదా చూడాలి.

Printed, Published and Owned by GATTU MAHESH, Printed at M R PUBLICATIONS, # 6-3-1880, Vanasthalipuram, Rangareddy, Telangana, 500070, EDITOR: GATTU MAHESH, DYNAMIC JANAMVOICE PUBLICATIONS, 2-80/A, VILL: ADAVISRIRAMPUR, MANDAL: MUTHARAM, DIST: PEDDAPALLI, TELANGANA , 505184. RNI NO: TGTEL/26/A0383, CELL: 8008398069, MAIL ID: honeyassociatesmnt@gmail.com